

## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా
# తెలంగాణ తల్లి

2వ పేజీలో...

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు.. మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్9 :** డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి.

# ఎంపీల ఆందోళన
## అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన



2వ పేజీలో...

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్9:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది.



2వ పేజీలో...

# ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

-రేపటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
-ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా
-మల్హోత్రా నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం
-ఆర్బీఐ 26వ గవర్నర్ గా మూడేళ్ల పాటు కొనసాగనున్న మల్హోత్రా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు.



-తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
-పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
-అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్9 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంత్రం హైదరాబాదులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలే
# మాకు ముఖ్యం



- ఎక్కడైనా తల్లికి కిరీటం ఉంటుందా
- తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ
- విగ్రహ ఏర్పాటు, రూపకల్పనపై అసెంబ్లీలో మంత్రుల వివరణ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 :** తెలంగాన తల్లి రూపం, విగ్రహ ఏర్పాటుపై సిఎం రేంవత్ రెడ్డి చేసిన ప్రకటనపై అసెంబ్లీలో వాడీవేడీ చర్చ సాగింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రులు అన్నారు. సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ..ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న
# పోలీసులు

పోలీసులను నిలదీసిన కేటీఆర్
కేటీఆర్‌ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



## పార్లమెంటులో
# వాయిదాల పర్వం

మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు

2వ పేజీలో...

## తెలంగాణ గ్రూప్-2
# హాల్ టికెట్ల విడుదల




హైదరాబాద్,డిసెంబర్9 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి.

## ఇంట్లో పేలుడు
# ముగ్గురు మృతి

కోల్‌కతా, డిసెంబర్9 : ఒక ఇంట్లో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయుర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు.

అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతులను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క–సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలే మాకు ముఖ్యం

**మొదటిపేజీ తరువాయి...**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వారికి తెలంగాణపై ప్రేమ లేదని, సొంత ఎజెండాతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ తల్లి అంటే దేవతలా కాదు– మన ఇంట్లో అమ్మలా ఉండాలని తెలిపారు. తెలంగాణ తల్లి రూపంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదని మంత్రి కోమటి రెడ్డి అన్నారు. తెలంగాణ రాదనుకున్న సమయంలో నాలుగుకోట్లు మంది ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తల్లి సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు చరిత్రలో నిలిచి పోయిన రోజు అన్నారు. మా ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి ఎల్బీనగర్ చౌరస్తాలో కాల్చుకుని జై తెలంగాణ అనే నినాదంతో నాలుగు రోజులు మృత్యువుతో పోరాటం చేసి మృతి చెందాడని అసెంబ్లీలో గుర్తు చేసుకున్నారు. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన ఆస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం అని మంత్రి అన్నారు. నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా అన్నారు. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే అన్నారు. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బు÷–లలెట్స్ తగిలినా వెనక్కి తగ్గలేదన్నారు. ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం అన్నారు. తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించిందన్నారు. మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించిందని తెలిపారు. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయన్నారు. అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామన్నారు. తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నె÷–లకెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నారని మండిపడ్డారు.మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా? అని ప్రశ్నించారు. కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా? ఇదెక్కడి వాదన అని అసెంబ్లీలో కోమటి రెడ్డి మండిపడ్డారు. మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న అన్నారు. రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్ అన్నారు. ?రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇకపోతే తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ చిహ్నంలో మార్పు జరగలేదన్నారు. తెలంగాణ గీతాన్ని రూపొందించి అధికారికంగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. గతంలో ఉన్న విగ్రహాలు పార్టీకి సంబంధించినవని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రభుత్వపరంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్ర ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఇటీవల వరదలు వస్తే కేంద్రం కేవలం రూ.400 కోట్లు ఇచ్చిందని విమర్శించారు. కేంద్రం నుంచి నిధుల సాధనకు అందరం కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సొంత అజెండాతో తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తున్నామంటూ భారాస, భాజపా నేతలు మాపై విమర్శలు చేస్తున్నారు. గత పదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్కడైనా అధికారికంగా ఆవిష్కరించారా? కేటీఆర్ సోదరికి దేవతా విగ్రహ రూపాన్ని ఇస్తే ఎలా ఉంటుందో అలా పెట్టుకొని దాన్ని రాష్ట్ర ప్రజలపై రుద్దారు. నేడు మేం తెలంగాణ బిడ్డల అస్తిత్వానికి అనుగుణంగా ఉండేలా విగ్రహాన్ని రూపొందించాం. గుండెల నిండా పాడుకునే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన గత పాలకులకు రాలేదు. నేడు మేం చేస్తుంటే అడ్డుకుంటున్నారు. ఉద్యమ సమయంలో టీజీ అని.. అధికారంలోకి వచ్చాక టీఎస్ అని మార్చారు.

## బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

**మొదటిపేజీ తరువాయి...**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 :** దీక్షా విజయ్ దివస్ సందర్భంగా సోమ వారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌లోని అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి బయల్దేరారు. దీంతో అసెంబ్లీ గేటు–2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధు లు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

**మొదటిపేజీ తరువాయి...**

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్9 :** పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియను న్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెం ట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండ మెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించకపోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజీ తరువాయి...**

వేదమంత్రాల సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గేయ రచయిత అందెశ్రీని సీఎం సన్మానించారు.గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క–సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్న కంకులు తెలంగాణ తల్లి చేతిలో పొందుపరిచారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. యావత్ తెలంగాణ మొత్తం పండగ చేసుకునే పర్వదినం డిసెంబర్ 9గా అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి మొదటి ఏడాదిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుందని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం సమయంలో తెలంగాణ సంస్కృతిని అవహేళన చేశారని, నేడు మన సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పేలా తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. గత పాలకులు కుటుంబం గురించి ఆలోచించారే కానీ యావత్ తెలంగాణ గర్వించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలన్న ఆలోచనకు నోచుకోలేదంటూ బీఆర్ఎస్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను తెలంగాణ తల్లిని చూసిన సమయంలో తన తల్లిని చూసిన భావన కలిగిందని, అదే భావన యావత్ తెలంగాణ కలిగే విధంగా



తెలంగాణ తల్లిని రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము 'టీఎస్'ను 'టీజీ'గా మార్చామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నారని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం 'టీఎస్' అని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతిచోట 'జయ జయహే తెలంగాణ' వినిపించేదని, కానీ రాష్ట్రం వచ్చాక ఆ గేయానికి గౌరవం దక్కలేదని విమర్శించారు. అందుకే తాము ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. తెలంగాణ పదేళ్ల పాటు వివక్షకు గురైందన్నారు. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి ఊపిరిలూదారని, వారిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని తాము సంక్షేమం వైపు నడిపిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఎందరో కవులు, కళాకారులు, రచయితలు వారి పాటలతో యావత్ తెలంగాణ యువతను చైతన్యపరిచి ఉద్యమం వైపు సాగించడంతోనే తెలంగాణ సాధ్యమైందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ షో ప్రజలను ఆకట్టుకుంది. ఈ డ్రోన్ షో ద్వారా ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేయడం విశేషం. ప్రజా పాలన ముగింపు ఉత్సవాల సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

**మొదటిపేజీ తరువాయి...**

శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.



ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షించాలి.




కొప్పుల చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా తల్లి పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ సోనియాకు తెలంగాణ అంటే ప్రత్యేక అభిమానమని, అంతకుమించిన అనుబంధమని అన్నారు. ఆవిడ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ పార్టీ నాయకులు, శ్రేణులంతా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్, తాళ్లూరి రాము, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, లింగాల రవికుమార్, ఎయిర్టెల్ నరసింహారావు, మక్కా శేఖర్ గౌడ్, బోడ శ్రావణ్, భానోత్ ఉత్తేజ్ నాయక్, సురేష్ నాయక్, సైదులు, గురుమూర్తి, మాజీద్, అంజనీ కుమార్, బచ్చలకూరి నాగరాజు, పార్వతి రెడ్డి, శ్రీకళా రెడ్డి, హారిక నాయుడు, జిల్లా సాంస్కృతిక విభాగ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు**



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొలు శివ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించి సోనియాకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి,పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం లు మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా,ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని సోనియా గాంధీ తెలంగాణ ప్రజల, విద్యార్థుల, ఉద్యమకారుల 60 సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చారనీ కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ నిజమైన తెలంగాణ తల్లి అని అన్నారు,ఆనాడు అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటుకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుదుల వెంకన్న,గోటికార్ కిషన్ జి, మంతెన సురేష్, ఐలి శ్రీనివాస్, నాంపల్లి సతీష్, ఆకుల శ్రీనివాస్, సందీప్, శ్రీకాంత్ లతో పాటు మండల,మున్సిపల్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

**మొదటిపేజీ తరువాయి...**




గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

# ఉన్నత చదువుతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు..

**వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు**




**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9:** విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో, ఉపాధ్యాయుల సూచనలతో చదవగలిగినప్పుడు మంచి మార్కులు సాధిస్తారని ఉన్నత చదువులు చదివితేనే ఉన్నతమైన జీవితం లభిస్తుందని జమ్మికుంట వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి పూర్ణిమ పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ తరఫున పదవ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ఇన్ వన్,పరీక్షల మెటీరియల్ అందించారు. విద్యార్థులు బాగా చదివి మంచి జి.పి.ఏ సాధించాలని, 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు 'మా వనిత వాసవి క్లబ్ తరఫున చక్కటి పురస్కారం అందిస్తామని' వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా, ఉపాధ్యాయులు రమేష్, సంతోష్ కుమార్, అవినాష్, ఐలయ్య, స్రవంతి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ

**తరగతులను నిర్వహించిన డిఆర్పిలు**




**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9:** పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో కనీస సామర్థ్యాలు పెంపొందించుటలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల ప్రాథమిక మరియు ఉన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. సోమవారం మంథని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంథని మరియు ముత్తారం మండలాలలోని ఉపాధ్యాయులకు డిఆర్పిల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ, ముత్తారం మండలం విద్యాధికారి ఇరుగురాల ఓదెలు, ఎంఎన్ఓ హరి ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్, పద్మాదేవి, డిఆర్పిలు కర్రే ప్రవీణ్, సంధి సంపత్ రెడ్డి, గోపు దేవేందర్ రెడ్డి, కేతిపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్ల రవి శ్రీకాంత్ రెడ్డి, సీఆర్పీలు టీ మల్లన్న, కె సుప్రజ, ఎం రాధిక, ఏ స్వప్న లతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9:** జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు ప్రతినెల రెండవ మంగళవారం ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిపై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటపై కట్టుబడి ఉండి వెంటనే ప్రజావాణిపై అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.. ప్రతినెల రెండో మంగళవారం ప్రజావాణి ఏర్పాటు చేయాలని సంబంధిత గ్రామీణ అభివృద్ధి, జిల్లా స్త్రీ శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజావాణి ఉంటుందన్నారు. సంబంధిత సంక్షేమ శాఖ అధికారి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి జిల్లా స్త్రీ శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఎల్ డి ఎం, ఆర్టీసీ డిఎం, మెప్మా పీడీ సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు..

# అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథని జపాన్ హిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9:** అంతరాష్ట్ర కరాటే పోటీల్లో జపాన్ హిటోరియో కరాటే మంథని విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆదివారం హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీలో అంతరాష్ట్ర కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కరాటే శిక్షకులు రాష్ట్రరిఫ్రీ కమిషన్ సభ్యులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ హిటోరియో కరాటే విద్యార్థులు కథ మరియు కుమితి సబ్ జూనియర్స్, క్యాండిడేట్ విభాగాల్లో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిలో అట్టెం రాఘవ, సుంకరి భరద్వాజ్, పి సూర్య ప్రియ, కావేటి సంజయ్, బండారి మణికంఠ, బెజ్జంకి అక్షయ కీర్తన్ లు బంగారు పథకాలు సాధించారు. జడగల మనశ్విని వెండి పతకం సాధించగా పోగుల శివ శాకిత్, మారేడికొండ రిషి, వి అద్వైతీ కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిని జపాన్ సితోర్ యు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మాడ సంపత్, బాబురావు, ఇన్స్టక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, మెట్టు హాసిని కావేటి శివ గణేష్ లు అభినందించారు.

# ముత్యంపేటలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చొప్పదండి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఎన్ ఆర్ ఐ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యంపేట (కొండగట్టు) గ్రామానికి చెందిన చెప్యాల తిరుపతి ప్రమాదవశాత్తు జారీ పడడంతో కాలు ఆపరేషన్ అయినందున ఏమీ పని చేయటం లేక ఇబ్బంది పడుతున్న తిరుపతి కుటుంబానికి ముత్యంపేట ఎన్ ఆర్ ఐ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయంగా పదివేల రూపాయలు అందజేసారు.ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్ ఆర్ ఐ వెల్ఫేర్ అసోసియేషన అధ్యక్షులు మర్రి మల్లేశం,బొమ్మకంటి మహేష్, మాజీ వార్డు సభ్యులు ఒల్లాల మహేష్, గుండెటి సంజీవ్, పెరుమండ్ల శ్రీనివాస్, కోల మహేష్, ఒళ్ళాల మహేష్,పాల్గొన్నారు.



ఈ రోజుల్లో పిల్లల్ని పెంచడం పేరెంట్స్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ముఖ్యంగా టీనేజ్ పిల్లలవిషయంలో సరైననిర్ణయాలు తీసుకోకపోతే.. భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. పిల్లలు పెరుగుతున్న కొద్దీ వాళ్ల శరీరంలోని హార్మోన్ల మార్పులు వారికి చిరాకు, కోపంను కలిగిస్తాయి. పిల్లలు ఎదిగేకొద్దీ వారు ప్రశ్నించడం కూడా మొదలుపెడతారు. కాబట్టి పేరెంట్స్ తగిన కేర్ తీసుకోకపోతే భవిష్యత్‌లోపిల్లలు ఇబ్బందులుఎదుర్కోవాల్సి వస్తుంది. అలాజరగకూడదంటే పిల్లల విషయంతో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని మానసికనిపుణులుసూచిస్తున్నారు. అవేంటో చూద్దాం. చక్కగా చదువుకుంటూ.. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా కడపాల్సిన పిల్లలు ఈ మధ్య పూర్తిగా మారిపోతున్నారు. పెద్దల్ని గౌరవించకుండా, తల్లిదండ్రులు చెప్పిన మాట వినకుండా పెడచెవిన పెట్టడం వంటివి చాలామంది టీనేజర్లలో కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఈ వయస్సులోని పిల్లల విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి. వారిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

ఓపికగా వినండి: టీనేజర్లు వారికి సంబంధించిన అన్నీ విషయాల గురించి పేరెంట్స్‌కి చెప్పడానికి సందేహిస్తుంటారు. అందుకే వారిని అర్థం చేసుకోవాలి. వారితో ఫ్రెండ్లీగా ఉండాలి. కాస్త ఓపికగా వారు చెప్పింది వినాలి. సమస్యల ఏదైనా సరే దాన్ని పరిష్కరిస్తామని భరోసా కల్పించాలి. అలా అని పెద్ద పొరపాటులకు తావివ్వకూడదు. పిల్లలకు కోపం వల్ల కలిగే నష్టం గురించి తెలియజేయాలి. దాన్ని ఎలా అధిగమించి, సామరస్యంగా ఎలా మెలగాలో నేర్పించాలి.

వాదన వద్దు: టీనేజ్‌లో పిల్లలకు కోపం ఎక్కువగా ఉంటుంది. అర్థమయ్యేలా చెప్పాలి: టీనేజర్లు వారికి ఎదురైన సమస్యల గురించి చెబుతున్నప్పుడు దానిని పట్టించుకోకుండా ఉండకూడదు. పేరెంట్స్ వాళ్ల సమస్యను తీర్చకపోతే.. వాళ్లలో అసహనం పెరిగి, పేరెంట్స్ అంటే గౌరవం లేకుండా పోతుంది. పేరెంట్స్ ఎప్పుడూ అర్థం చేసుకోరు అనే భావన వారిలో కలుగుతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే వారితో ప్రతీ విషయం గురించి చర్చించాలి.

సలహాలివ్వాలి: టీనేజ్ పిల్లలు ఎవ్వరి మాట వినడానికి ఇష్టపడరు. వాళ్లు చేసినదే కరెక్ట్ అని అనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని తిట్టడం లేదా కొట్టడం వంటివి చేయకకూడదు. దీని వల్ల పేరెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంటారు. అందుకే వాళ్లకి కొంత సమాయన్ని కేటాయించి, మంచి సలహాలు ఇవ్వాలి. అంతేకానీ మీ నిర్ణయాన్ని పిల్లలపై బలవంతంగా రుద్దకూడదు.

మంచి నేర్పించాలి: టీనేజ్ పిల్లలు చాలా యాక్టివ్‌గా ఉంటారు. వాళ్లని ఎప్పుడూ ప్రోత్సహించండి. పిల్లలకు ఏది మంచి, ఏది చెడు అనే విషయాల గురించి చిన్నప్పటి నుండే అవగాహన కల్పించాలి. బయటకు వెళ్లినప్పుడు ఎలా ఉండాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలపాలి. సమాజంలో జరిగే సంఘటనలపై పిల్లలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. పెద్ద వాళ్లు, సన్నిహితులను గౌరవించడం నేర్పించాలి.

ఒంటరిగా వదిలేయకూడదు: ఈ రోజుల్లో చాలామంది టీనేజ్ పిల్లలు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడుతుంటారు. వారిని అలా ఎప్పుడూ వదిలేయకండి. వాళ్లని ఏదో ఒక పనిలో బిజీగా ఉండేలా చేయండి. ఒంటరిగా వారిని వదిలేయడం వల్ల వాళ్లలో మానసిక ఆందోళన కలుగుతుంది.

గోదావరిఖనిలోని స్థానిక కోర్టు ఆవరణంలో సోనియా గాంధీ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ లీడర్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మున్సిప్ కోర్టు ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా చేయడం జరిగింది లీగల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ మరియు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి సోనియా గాంధీ జన్మదిన కేక వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.... నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన గొప్ప నాయకురాలు రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగవుతుందని తెలిసి కూడా తెలంగాణకు ఇచ్చిన ఆమె గొప్పతనాన్ని చాటుకున్న గొప్ప నాయకురాలు అని ఆమె ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో రామగుండం కరీంనగర్ వరంగల్ లాగా సిటీల అభివృద్ధి ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాడి శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్క రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, పాత అశోక్, దేశెట్టి అంజయ్య, గొటో నరేష్ ,అరుణ్, జగిరి రాజయ్య, నూనె సత్యనారాయణ, ప్రకాష్, 50 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రహసనంగా ఆర్టీజీఎస్..

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** రియల్ టైమ్ గవర్నెన్స్? ప్రభుత్వ పాలన, ప్రజా సమస్యల పరిష్కారం, పాలనా పరమైన సమస్యల్ని పరిష్కరించడంలో టెక్నాలజీని వినియోగించడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దేశంలో ముందుంటారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధారిత పౌరసేవల్ని అందించడంలో మిగిలిన రాష్ట్రాలకు చంద్రబాబు ముందుచూపు ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత చంద్రనబాబు ఆలోచనలకు అనుగుణంగా ఏర్పాటైన సాంకేతిక వ్యవస్థల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ ఒకటి.ప్రభుత్వ యంత్రాంగాలు, శాఖలు అన్నింటిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఏక కాలంలో ఏ శాఖలో ఏ అంశాన్నైనా పరిశీలించేలా ఆర్టీజీఎస్ వ్యవస్థను తీర్చిదిద్దారు. క్లుప్తంగా చెప్పాలంటే విశాఖ సముద్ర తీర ప్రాంతంలో సముద్ర కెరటాలు, అటుపోట్లను కూడా వెలగపూడిలో కూర్చుని పర్యవేక్షించే అవకాశం ఆర్టీజీఎస్‌లో ఉండేది. తీర ప్రాంతాల్లో అలల తీవ్రత అధికంగా ఉన్న సమయంలో సందర్శకులు ప్రమాదానికి గురైతే ఆర్జీజీఎస్ కెమెరాల్లో పరిశీలించి విశాఖ పోలీసుల్ని అప్రమత్తం చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. 2017లో ఆర్టీజీఎస్ ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడి నుంచి సమావేశాలు నిర్వహించడానికి మొగ్గు చూపేవారు.ఆర్టీజీఎస్‌కు మరో కోణం కూడా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు టెక్నాలజీ వినియోగంపై ఉన్న మక్కువను కొందరు తప్పుదోవ పట్టించారనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవడాన్ని పాలనలో భాగం చేశారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించడంలో రికార్డు స్థాయిలో సానుకూల ప్రజాభిప్రాయలు వచ్చినట్టు నివేదికలు అందేవి.తుఫానులు, ప్రకృతి విపత్తులు, నష్ట పరిహారం, పంటల నష్టం, రైతు సాయం వంటి ఏ విషయంలోనైనా 80శాతం అనుకూల ఫలితాలు వచ్చేవి. వాటిని ముఖ్యమంత్రి కూడా పరిగణలోకి తీసుకునే వారు. ప్రభుత్వం తలపెట్టిన ఏ కార్యక్రమంపై అయినా ఐవీఆర్ఎస్, ప్రజాభిప్రాయ సేకరణ, సంతృప్తి స్థాయిలో ప్రజల మద్దతు తతంగం కొనసాగేది. క్షేత్ర స్థాయిలో పరిస్థితులకు ఈ ప్రజాభిప్రాయాలకు ఏమాత్రం పొంతన ఉండేది కాదు. ఈ పొరపాటు ఎక్కడ జరుగుతుందనేది కూడా గుర్తించలేకపోయారు.మెరుగైన పౌర సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఇటీవల నిర్ణయించారు. ఐవిఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని, ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో పాటు క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరు ఇబ్బందులు తప్పడం లేదు.ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకుంటోంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారుల నుంచి ఆయా పథకాల అమలుపై వారి అభిప్రాయం కోరుతూ ఐవిఆర్ఎస్ కాల్స్ వెళతాయి. ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం మార్పులు చేర్పులు చేసుకుని పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్దిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా.....దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తీసుకోనున్నారు.పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు.ప్రజల నుంచి వచ్చే ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే.. వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగు పరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఒపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్ కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు.ఈ క్రమంలో పబ్లిక్ గ్రివెన్స్‌లో ప్రజలు అందించిన ఫిర్యాదులు పరిష్కరించేసినట్టు ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. ఫిర్యాదులు పరిష్కరించకపోయినా, యథాతథంగా అలాగే ఉన్న వాటిని కూడా గ్రివెన్స్ రిడ్రెస్డ్ క్యాటగిరీలో చేర్చేస్తున్నారు. ఫిర్యాదుల్ని నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించాలనే నిబంధనలు ఉండటంతో పరిష్కారమైనా లేకపోయినా అర్జీలను ముగిస్తున్నారు. దీంతో ఇదంతా ప్రహసనంగా మారింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పిలోషిప్ అవార్డు అందుకున్న పాత సత్యం..

**జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** ఢిల్లీలోని పంచశీల క్షేత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ పీలోషిప్,అవార్డు దళిత సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్ చేతుల మీదుగా ప్రధానం చేసినారు, పాత సత్యం, గ్రామ సర్పంచిగా సోషల్ వర్కర్స్ గా సేవలు మరియు అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేసినందుకు అవార్డు ప్రధానం చేశారు ఇందుకుగాను జమ్మికుంట మండలానికి చెందిన పాత సత్యం, సంతోషం వ్యక్తం చేశారు, ఈ అవార్డు రావడానికి సహకరించిన జాతీయ సెలక్షన్ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర నాయకులు పసుల రామ్మూర్తి,కి అభినందనలు తెలియజేశారు, వారితోపాటు వచ్చిన పోలు బిక్షపతి, మేడి మహేందర్, ఎండి సలీం, ఎండి ముస్తఫా, పాత శ్రీనివాస్, లకు పాత సత్యం, అభినందనలు తెలిపారు..



# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తేది. 23.12.2024 న రామగుండం ఏరియా−1 లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు సింగరేణి దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించబడును. ఈ సందర్భముగా ఈ క్రింద పేర్కొన్న కార్యక్రమములు నిర్వహించబడును. గృహ శోభ పోటీలు 19.12.2024 పర్యావరణ సహిత పచ్చదనంతో ఆహ్లాదకరమైన గృహములు అనగా కంపెనీ క్వార్టర్స్ మాత్రమే పోటీలు నిర్వహించబడును. పోటీలలో పాల్గొను ఆసక్తి గల ఉద్యోగులు తమ పేరు, క్వార్టర్ నెం, సెల్ ఫోన్ నెం తదితర వివరములను ఆర్జీ−1 జియం కార్యలయం లోని సింగరేణి సేవా సమితి కార్యలయం నందు నమోదు చేసుకొనగలరు.దీపాళంకరణ 20.12.2024 రోజున మహిళలకు యువతులకు సాయంత్రం 4.00 గంటలకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు దీపాళంకరణ పోటీలు నిర్వహించబడును. ఆటల పోటీలు 21.12.2024 మధ్యాహ్నం 3.00 ఆటల పోటీలు (మహిళలకు మాత్రమే) సింగరేణిలో పని చేయుచున్న ఉద్యోగులకు, గృహిణులకు, వారి పిల్లలకు, యువతులకు, సింగరేణి ప్రభావిత మరియు పరిసర ప్రాంత మహిళలకు వివిధ ఆటల పోటీలు స్థానిక జియం కాలనీ గ్రౌండ్ నందు 3.00 గంటల నుండి నిర్వహించబడును.23.12.2024 సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భముగా జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు ఉదయం 9.00 గంటలకు జెండా ఆవిష్కరణ, వివిధ డిపార్ట్ మెంట్స్ స్టాల్స్ మరియు సింగరేణి సేవా సభ్యులచే ఏర్పాటు చేసిన తెలంగాణ రుచుల తిను బండారముల స్టాల్స్ ప్రాంరంభించబడును. సాయంత్రం 6.30 నిల నుండి సింగరేణి దినోత్సవ వేడుకలు అత్యంత వైభవముగా పలు సాంస్కృతిక కార్యక్రమములతో పాటు ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ సేవా సభ్యులకు జ్ఞాపికలు పలు పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానం అందజేయబడును. కావున ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సింగరేణి ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు మరియు సింగరేణి ప్రభావిత ప్రాంత మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు కుటుంబ సభ్యులతో హాజరయి పసందైన తెలంగాణ వంటకాలను రుచి చూసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలియజేయనైనది.

## పట్టుదల గల ప్రజా నాయకుడు రితీష్ రెడ్డి

### టిడిపి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** అభివృద్దేప్రధాన లక్ష్యంగా ప్రజల మనసులను తెలుసుకున్న పట్టుదలగల ప్రజానాయకుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ (ఇంచార్జ్) సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో కొనియాడారు. బద్వేల్ నియోజకవర్గం ప్రాంతం అభివృద్దే లక్ష్యంగా చేసుకొని ప్రజల మనసులను తెలుసుకొని వారి తాతగారైన మాజీ దివంగత మంత్రి వీరారెడ్డి ట్రస్టు ద్వారా మరియు విద్య సంస్థల ద్వారా నిరుద్యోగ నిర్మూలనకు అభివృద్ధి అంటే ఇలా ఉండాలి నాయకుడు అంటే ఇలా నడుచుకోవాలి అనే దృక్పథంతో బద్వేల్ నియోజకవర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామాలలో తారు రోడ్లు, సిమెంట్ రోడ్లను, పట్టణాలలో సీసీ రోడ్లను మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండేందుకు అనేక రకాలు చర్యలు తీసుకుంటూ ముందుకు నడుస్తున్నాడని అన్నారు. అభివృద్ధి కార్యక్ర మాలు బద్వేల్ నియోజకవర్గం లో శరవేగంగా జరుగుతున్నాయని అందుకు నియోజవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డికృషి చెప్పలేనిదని మంచూరు సూర్యనారాయణ అన్నారు.

# మరో వివాదంలో కొండా సురేఖ

**వరంగల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ.. ఈ సారి ఏం చేశారో తెలుసా? తెలంగాణ దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖను వివాదాలు వెంటాడుతున్నాయి. ఆమె కావాలని చేస్తున్నారా.. లేక అనుకోకుండా వస్తున్నాయా తెలియదు కానీ, ఏదో ఒక వివాదం ఆమెను చుట్టుకుంటోంది.తెలంగాణ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. రేవంత్‌రెడ్డి క క్యాబినెట్‌లో మహిళా మంత్రి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురాలు. కానీ, ఏడాది పాలనలోనే ఆమె మరోసారి మూడుసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. మొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేసి అందులోకి అక్కినేని కుటుంబాన్ని లాగారు. ఇప్పటికీ ఆ కేసు కొనసాగుతోంది. తర్వాత ఇంట్లో బీరు పార్టీ అంటూ ఆమె స్వయంగా తన స్నేహితురాలుకు చెప్పడం, ఆ వీడియో వైరల్ కావడం సంచలనంగా మారింది. తాజాగా వేములవాడ రాజన్న కోడెల వివాదం సదరు మంత్రిని చుట్టుకుంది.వేములవాడ రాజన్న క్షేత్రాన్ని దక్షిణ కాశీగా భావిస్తారు. ఇక్కడ కోడెను కట్టే సంప్రదాయం ఉంది. వేలాది కోడెలు రాజన్న ఆలయం ఆధీనంలో ఉంటాయి. అయితే ఇటీవల రాజన్న కోడెలు వరంగల్ జిల్లా గీసుకొంలో ప్రత్యక్షమయ్యాయి. కోడెల పంపిణీలో ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో కోడెలు పక్కదిరి పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో భజరంగ్‌దళ్ నేతలు ఆందోళన చేపట్టారు. మంత్రి సిఫారసుతోనే ఆగస్టు 12న 49 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయాధికారులు అప్పగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించారని ప్రచారం జరుగుతోంది. రైతుకు



కేవలం రెండు లేదా మూడు కోడెలు ఇవ్వాలి. కానీ, మంత్రి చెప్పారని ఒక్కరికే 49 కోడెలు అప్పగించడం ఇప్పుడు వివాదాస్పదమైంది.ఇదిలా ఉంటే రాంబాబు అనే వ్యక్తి మాత్రం తాను టెండర్ ద్వారా 49 కోడెలు క కొనుగోలు చేసినట్లు పోలీసులకు తెలిపాడు. కోడెల పక్కదారి విషయమై మంత్రి అనుచరుడైన రాంబాబుపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పశువుల వ్యాపారిగా ఉన్న మంత్రి అనుచరుడికి రాజన్న కోడెలు అప్పగించడంపై భక్తులు కూడా మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి కోడెలు ఇవ్వడం వెనుక మంత్రి ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. మంత్రి కొండా సురేఖ సిఫారసు చేసినట్లు చెబుతున్న లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై భక్తులు ఆంగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేములవాడకు కుటుంబంతో వచ్చిన కొండా సురేఖ.. దర్శనం కారణంగా స్వామివారికి మహానైవేద్యం ఆలస్యం అయింది. దీనిపైనా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కోడెలను పక్కదారి పట్టించడంపై మండిపడుతున్నారు.

సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆగుల్ల శంకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు తిపిరిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో సంచార జాతులకు రాజకీయ అవకాశం లేకుండా పోయిందని, రాజ్యాంగంలో సంచార జాతులకు రిజర్వేషన్స్ లేక మా జాతులకు అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలక పక్షం, ప్రతిపక్షం మాకు రాజ్యాధికారం లో భాగంగా మా కులానికి ఎమ్మెల్సీ పదవి కానీ, ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఆయన అన్నారు. నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని సంచర జాతి బిడ్డ మధనం గంగాధర్ ను ఈసారి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని, సంచార సామజిక వర్గాల నుండి విద్యా వేత్త మధనం గంగాధర్ తన ఉద్యోగ జీవితం త్యాగం చేసి ప్రజా సేవ కోసం ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్నారు. వారికి అధికార పార్టీ సపోర్ట్ చేయాలనీ సంచార జాతుల సంఘం ప్రభుత్వాన్ని కోరారు.. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచార జాతి కులాలు బిసిల్లో 52, ఎస్సి ల్లో 10, ఎస్టీ ల్లో 4 కులాలు ఉన్నాయన్నారు. ఇవి జనాభా ప్రకారం బిసిల్లో 12శాతం, ఎస్సీ లలో 20శాతం, ఎస్టీ ల్లో 10శాతం ఉన్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రములో 6 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్న సందర్భంగా మా సంచార జాతి బిడ్డలను మొదటి ప్రాధాన్యత ఓటుతో మధనం గంగాధర్ ను గెలిపించుకుందామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆగుల్ల శంకర్, బోయ రాములు, అరె రాములు దొమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆంజనేయులు మొండిబండ, తాళ్ల స్వామి కార్యదర్శి, దొమ్మర, గోత్రాల, వీర బద్రియ, మొండిబండ, మందుల, గంగిరెద్దుల కులాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని, కోర్టును, వేములవాడ నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని ఆది శ్రీనివాస్ అన్నారు..చెన్నమనేని పిటీషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు..15 సంవత్సరాల పాటు హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది..విచారణ సందర్భంగా కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఫేక్ డాక్యుమెంట్లు సమర్పించారని, ఇందుకు చెన్నమనేని రవేష్ కు 30 లక్షల జరిమానా విధించిన హైకోర్టు.. ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు, 5 లక్షలు హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీకి చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది.. నెల రోజుల్లో చెల్లింపులు పూర్తిచేయాలని చెన్నమనేని రమేష్ కు హైకోర్టు ఆదేశం.. ఆది శ్రీనివాస్ తరపున సీనియర్ అడ్వకేట్లు రవి కిరణ్ రావు, రోహిత్ వాదించారు..




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని రెండు సార్లు త్యాగం చేశారని, దేశ సమగ్రత, సమైక్యతల కోసం, పార్టీ పటిష్టత కోసం పనిచేశారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో పార్టీ దెబ్బతింటుందని తెలిసి కూడ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ అమరుల త్యాగాలకు చలించి పోయిన సోనియా గాంధీ, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, ఆత్మగౌరవ ఉద్యమాన్ని గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రములో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్ లు పోలగాని బాలు గౌడ్,ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చెంచల శ్రీనివాస్, నిఖిల్, రావుల రాంబాబు, గండూరి రమేష్, నాగుల వాసు, ఆలేటిమాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వ్యవసాయ ముఖచిత్రాన్ని మార్చి రైతులను వ్యాపారవేత్తలుగా చేద్దాం

## -సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి,డిసెంబర్9: ప్రోత్సహించి ఎక్కువ దిగుబడినిచ్చే పంటలు, సాగుబడిలో అధునాతన సాంకేతిక పద్ధతుల వినియోగం తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించి రైతులను వారి ఉత్పత్తులను అమ్ముకోవడంలో వ్యాపారవేత్తలుగా మార్చడానికి కృషికల్ప ఫౌండేషన్ ద్వారా కృషి జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అక్కన్నపేట మండలంలో ప్రహర్ష, ప్రసిద్ధ ఎఫ్ పిఓ ల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నదని అన్నారు. ఇలాంటి అదునాతన పద్ధతులు జిల్లాలోని రైతులకు ప్రయోజనకరంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆదర్శ రైతులు, ఎఫ్ పిఓలు, విద్యార్థులు ఇలాంటి వాటిపై స్పష్టమైన అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. దాంతో పాటు రైతులు ఆసక్తిని కనబరిచి బృందంగా ఏర్పడి ఎఫ్.పి.ఓ. లుగా ఏర్పడాలని ఎఫ్ పిఓ ల కొరకు జిల్లాలోని వంటిమామిడి వ్యవసాయ ఉత్పత్తుల కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు కృషికల్ప ఫౌండేషన్ పరిశీలించాలని, జిల్లాలో గల ప్రహర్ష, ప్రసిద్ధ ఎఫ్.పి.ఓ.ల ద్వారా సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి సుముఖంగా ఉన్న ఇలా అగ్రి కంపెనీతో ఎం.ఓ.యు.లను కుదిర్చారు. అనంతరం వివిధ సంస్థలు రైతులకు అందించే అవకాశాలను గురించి వివరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, కృషికల్ప ఫౌండేషన్ సిఈఓ సిఎం.పాటిల్, నాబార్డ్ డిడియం నిఖిల్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిద్దాం..



మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వివిధ శాఖల అధికారులు సమయపాలనకు ప్రాధాన్యత నివ్వాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో సంబంధిత డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చిన ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నామని అధికారులందరూ ప్రజావాణి రోజున 10-15 నిమిషాలకల్లా హాజరు కావాలని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-06, ధరణి- 23, పింఛన్లు-02, ఇతర సమస్యలు-22 మొత్తం 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును మీ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, మీ పరిధి కాని సమస్యలపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలన్నారు.

# వంగరామయ్యపల్లి లో సోనియా జన్మదిన వేడుకలు



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: తెలంగాణ ఇస్తే ఆంధ్రాలో పార్టీ నష్టపోతుందని తెలిసినా.. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ తన పుట్టినరోజు సందర్భంగా 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు.. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేడు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజును సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని వంగ రామయ్య పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మండల పార్టీ అధ్యక్షులు బంకచందు ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటం ముందు గిరిజన మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న ఫుట్బాల్ క్రీడాకారుల ఎంపికలు



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ లో భాగంగా సిద్దిపేట జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ పర్యవేక్షనలో ఫుట్బాల్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల19 న ఉంటాయిని ఇంచార్జి డి వై ఎస్ ఓ జయదేవ్ ఆర్యా, సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ అక్బర్ నవాబ్ సోమవారం తెలిపారు. ఫుట్బాల్ పై ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, అలాగే 10వ తరగతి నకల్ కాపీ తీసుకొని రావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు వారం రోజుల పాటు ప్రత్యేక కోచింగ్ ఇవ్వబడుతుందని, వారం రోజుల క్యాంప్ తర్వాత ఈ నెల 27 న హైదరాబాద్ లోని జింఖానా స్టేడియం లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొంటారని తెలిపారు.

# సాంకేతిక నైపుణ్యతను అంది పుచ్చుకోవాలి




## -రాష్ట మంత్రి సీతక్క

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: వెంగళరావు నగర్ లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ సాంకేతిక శిక్షణ సంస్థను సందర్శించిన మంత్రి సీతక్క. ఈ సంధ్బంగా మంత్రి సీతక్కకు ఆప్యాయంగా స్వాగతం పలికిన విద్యార్థులు.. విద్యార్థినిలతో మాట్లాడి వారి యోగ క్షేమాలు తెలుసుకున్న అనంతరం సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినుల కేరింతల నడుమ వారితో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థినులకు కేక్ తినిపించిన సీతక్క.. మంత్రి సీతక్క ఆప్యాయత, అనురాగాన్ని చూసి సంతోష పడ్డ విద్యార్థులు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా హాస్టల్లో ఉన్నామని బాధపడాల్సిన అవసరం లేదని, నేను కూడా హాస్టల్లోనే ఉండి చదువుకున్నానని, హాస్టల్లో ఎంతోమంది స్నేహితులు ఉంటారు వారితో రకరకాల ఐడియాస్ ను, సంతోషాన్ని, బాధని పంచుకోవచ్చు.. ఒకరికొకరు చేయూతగా నిలవచ్చు.. భవిష్యత్తును కూడా ప్లాన్ చేసుకోవచ్చని అన్నారు. రాష్ట ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థానంలోకి రావాలని ఆకాంక్షించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతిక నైపుణ్య పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రోత్సహిస్తోందని, స్కిల్ యూనివర్సిటీని ఇప్పటికే ప్రారంభించుకున్నామని, జాబ్ మార్కెట్ కు అనుగుణంగా ఉపాధి రంగాన్ని ఎంచుకోవాలి.. లక్ష్యాన్ని తోటి ఈరోజు నుంచే అడుగులు వేయడం ప్రారంభించి లక్ష సాధనలో విజయం సాధిస్తారని మంత్రి సీతక్క అన్నారు. వెంగళరావు నగర్ లోని ప్రభుత్వ శిశు విహార్ ను సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క..

# 74 లో డిగ్రీ చేసిన పూర్వ విద్యార్థులతో 50 ఏండ్ల స్వర్ణోత్సవాల వేడుకలు



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974లో డిగ్రీ పూర్తి చేసి యాబై సంవత్సరాలు పూర్తయినందున కళాశాలలో స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించే తల పెట్టామని స్వర్ణోత్సవ సంబరాల వేదిక కమిటీ సభ్యులు హరిశ్చంద్ర తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు అమ్మన చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఈనెల 20న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియం ఈ సంవత్సరం సంబరాలకు వేదిక కానుందని, ఈ స్వర్ణోత్సవం సంబరాలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన కొనసాగుతాయని, 1974లో డిగ్రీ పూర్తి చేసిన అన్ని బ్యాచ్ ల, గ్రూపుల విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 1974లో సిద్దిపేటలో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు చదువుకున్నారని ఇప్పుడు ఎక్కడ ఉన్న సంబరాలలో పాల్గొనాలన్నారు. పూర్వ విద్యార్థులకు అధ్యాపకులకు ఈ సందర్భంగా సన్మానం చేస్తున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం కమిటీ సభ్యులను నేరుగా కానీ, ఫోన్ ద్వారా 9618195145 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు..

# మానవ సంబధాలును దెబ్బతీస్తున్న చరవాణిని..




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9: పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా చరవాణి (సేల్ ఫోన్), సోషల్ మీడియాకు అతుక్కుపోతున్నారు.. ఈ రోజుల్లో మానవ సంబంధాలు దెబ్బతినడానికి అధునాతనమైన చరవాణిలే.. ప్రధాన కారణమని ఓ సర్వేలో తేలింది.. 73శాతం తల్లిదండ్రులు, 69శాతం పిల్లలు ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. చరవాణి వదిలి ఉండలేని పెద్దలు 76శాతం ఉంటే, పిల్లలు 71శాతం ఉన్నారు. తల్లిదండ్రులు చరవాణిని తగ్గించి ఆదర్శంగా నిలవకుండా, అర్థవంతమైన బంధాలను ఏర్పరచుకోనే విషయంలో తమ పిల్లల సామర్థ్యాల పై ఆందోళనగా ఉన్నట్టు సర్వే తేల్చడం గమనార్హం.

సమావేశం నిర్వహించా రు.హా ధరణిహావెబ్ సైట్ లో నూతనంగా పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సెషన్ మొదలగు మాడ్యుల్స్ ను ప్రభుత్వంహా జిల్లా కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించ డం జరిగిందని,హా వీటిని వేగవంతంగా క్లియర్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు నేషనల్ హైవే అథారిటీకి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు , అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం..



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** గోదావరిఖని స్థానిక ప్రధాన చౌరస్తాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల 634 లబ్ధిదారులు ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ అలాట్మెంట్ అయినా శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కృతజ్ఞతతో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రధాన చౌరస్తాలో బాణాసంచాలు పేల్చి స్వీట్ల పంపిణీ నిర్వహించి సంబరాలు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎంతో మంది ఎమ్మెల్యేలు అయినారు కాన్ని ప్రభుత్వాలు వచ్చినా కానీ ఈ ప్రజా పాలన ప్రభుత్వ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 634 మందికి ఇల్లు మెంబర్ ఇచ్చిన అలాట్మెంట్ చేయడం జరిగింది ఎన్నో ఏళ్లుగా కిరాయిలతో కట్టలేక ఉద్యోగాలు లేక పిల్లలు చదువులు మరియు బతకడమే కష్టంగా ఉన్నది మా కష్టం మొత్తం కిరాయికి పోతున్నదంతో చాలా ఇబ్బందులు పడినాము ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నేతృత్వంలో అందరికీ 634 మందికి పక్కా ఇడ్లు పంపిణీ చేయడం జరిగింది మిగిలిన అసంపూర్ణంగా ఉన్న ఇండ్లకు రెండు నెలల్లో పూర్తి చేసి మౌలిక సదుపాయాలకు నిధులు ఇచ్చి గృహప్రవేశం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెక్ ఇస్తున్నారా? ఈ జాగ్రత్తలు మస్ట్..

## లేదా డబ్బు పోయే అవకాశం ఉంది.



ఆన్ లైన్ పేమెంట్లు వచ్చిన దగ్గర నుంచి బ్యాంకుకు వెళ్లేవారి సంఖ్య చాలా తక్కువ అయింది. అప్పుడు 100 మంది వెళ్తే ఇప్పుడు ఓ 30 మంది వెళ్తున్నారు కావచ్చు. రోజు బ్యాంకుల్లో క్యూ ఉండేది. కానీ ఇప్పుడు ఇలా వెళ్లి వర్క్ చేసుకొని అలా వచ్చేయచ్చు. మరి సులభమే కదా. అయితే బ్యాంకుకు వెళ్లాక ఈ స్లిప్స్ రాయడం పెద్ద తలకాయ నొప్పి కదా. అవి రాయడం రావాలి. లేదంటే పక్కన వారిని అడగాలి. కాస్త మిస్టక్ అయినా కూడా తేడాలు వచ్చేస్తాయి. అయితే మీరు చెక్ లను ఉపయోగిస్తారా? అవును చాలా మంది వినియోగిస్తున్నారు కదా. మరి వీటి గురించి ఓ ఇంట్రెస్టింగ్ టాపిక్ తెలుసుకుందాం. బ్యాంక్ చెక్కు ద్వారా చెల్లింపు చేయాలంటే చాలా నియమాలు ఉంటాయి. చాలా మందికి వీటి గురించి పూర్తి విషయాలు తెలియదు. బ్యాంకు చెల్లింపు చేయడానికి కొన్ని సార్లు ఈ రీజన్ ల వల్లనే నిరాకరిస్తుంటుంది. అయితే చెక్కులపై సంతకాల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. దానికి సంబంధించిన విషయాలను అర్థం చేసుకోవాలి. అందుకే ముందుగా చెక్కులపై పదాలలో ఉన్న కొన్నింటి అర్థం కూడా తెలుసుకోవాలి. మరి చెక్కుపై మొత్తం సంఖ్యలతో పాటు పదాలలో రాయడం కామన్ గా చూస్తాం. దీని అర్థం మీకు తెలుసా? చెక్కుపై పదాలతో మొత్తాన్ని రాసిన తర్వాత 'రూపాయిలు మాత్రమే' అని రాస్తారు. అదే ఇంగ్లీష్‌లో అయితే ఓన్లీ అని రాయడం ప్రతి సారి రిపీట్ గానే ఉంటుంది. ఈ పదాలు మాత్రం అసలు మారవు. అయితే, కొందరు మాత్రం డబ్బును అంకెల్లో రాస్తారు. కానీ అక్షరాల్లో రాయడం మాత్రం మర్చిపోతుంటారు. మరి ఇలా చెక్కుపై రూపాయలు మాత్రమే అని ఎందుకు రాస్తారో మీకు తెలుసా? "రూపాయలు" తర్వాత మాత్రమే అని రాయాలి. ఎందుకంటే చెక్ ట్యాంపరింగ్ నిరోధించడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. మొత్తం లేకుండా కేవలం "రూ" అని రాస్తే చెల్లించాల్సిన మొత్తాన్ని ఇతరులు పెంచే అవకాశం కూడా ఉంటుంది. అందుకే మీరు రాసిన దానికంటే ఎక్కువ విత్‌డ్రా చేసుకోవద్దు అంటే ఇలా రాయాలి. వారికి అంకెల్లో లేదా పదాలను జోడించే అవకాశం లేకుండా ఇలా రాయాలి. చెక్‌పై మొత్తాన్ని అంకెల్లోనే కాకుండా అక్షరాలలో కూడా రాయాలి. అంకెల తర్వాత చివర పదాలతో రాయడం వలన ఎవరైనా చెక్కును మార్చడం, పెద్ద మొత్తాన్ని క్లెయిమ్ చేయడం వంటి సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ఇక కరెన్సీని "రూపాయిలు మాత్రమే" అని రాయడం వలన ఉద్దేశించిన మొత్తం గురించి ఎటువంటి ఇబ్బంది, గందరగోళం వంటి సమస్యలు రావు. అందుకే ఈ చెక్కుల విషయంలో మోసానికి గురి కాకుండా, భద్రతా కారణాల దృష్ట్యా బ్యాంకింగ్ వ్యవస్థల్లో ఇది ఒక ప్రామాణిక విధానాన్ని పెట్టారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఎక్కువగా అవడం వల్ల చెక్కుల ద్వారా లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయి అని చెప్పాలి. కానీ, చెక్ ఇస్తే మాత్రం దానికి సంబంధించిన నియమాలను తెలుసుకోవడం మాత్రం అసలు మర్చిపోవద్దు. అందుకే మీరు మొత్తాన్ని అంకెలను వేసిన తర్వాత కూడా ఆ మొత్తాన్ని అక్షరాలలో రాయండి. అక్షరాలలో చివరగా రూపాయలు మాత్రమేనని రాయడం కూడా మర్చిపోవద్దు.

# తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు

**9, 10 తరగతుల సిలబస్ లో స్వల్ప మార్పు**
**నిబంధనను 8వ తరగతి వరకు**
**మాత్రమే అమలు చేయాలి**
**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్9 :** 10 తరగతి మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.. తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు తెలుగును ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.



**కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ సుదీర్ఘ కల నెరవేరింది. ఆయన అనుకున్నది అనుకున్నట్లుగానే ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించాయి. త్యాగాలకు సిద్ధమయి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తన ధ్యేయమని చెప్పిన పవన్ కల్యాణ్ అన్న మాట ప్రకారం నిలబెట్టుకున్నారు. సీట్లు చూడలేదు. కేంద్రంలో మంత్రి పదవులు ఆశించలేదు. రాష్ట్రంలో మంత్రి పదవులు ఇన్ని ఇచ్చారన్న అసంతృప్తి ఎంత మాత్రం లేదు. ప్రజలకు ఏదో చేయాలన్న తపనతోనే పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన సన్నిహితులు కూడా చెబుతున్నారు. దీంతోపాటు ఈ ఎన్నికల్లో నెగ్గడానికి తనకంటూ ఒక వ్యూహం ఉందని చెప్పిన పవన్ కల్యాణ్ అంతా తన వ్యూహం ప్రకారమే ముందుకు వెళ్లారు. ఎన్ని సీట్లు తీసుకున్నామన్నది కాదని, ఎన్ని గెలిచామన్న ఆయన మాటను నిజం చేస్తూ స్ట్రయికింగ్ రేటు వంద శాతం వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో జనసేన 21 స్థానాల్లో బరిలోకి దిగి అన్నింటిలో విజయం సాధించడంలో పవన్ కల్యాణ్ పాత్రను ఎవరూ కాదనలేరు. కూటమి విజయంలో ఆయన పోషించిన భూమికను కూడా ఎవరూ తోసిపుచ్చలేరు. ఎందుకంటే ఎన్ని విమర్శలు వచ్చినా.. ఎన్ని ట్రోలింగ్ లు ఎదురయినా సరే పవన్ కల్యాణ్ మాత్రం అదరలేదు. బెదరలేదు. లక్ష్యం వైపు చూశారు. దానినే గురి చూసి కొట్టగలిగారు. సరే ఉప ముఖ్యమంత్రి పదవి వచ్చిందని సంతోషపడాలా? లేదా? లో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. చంద్రబాబు నాయుడుతో పాటు మరో 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ భవిష్యత్ లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ఎలా ఉంటాయో ముందే ఊహిచలేం. ఎందుకంటే... చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రయోజనాలు ఎంత ముఖ్యమో.. అదే సమయంలో పార్టీ పదికాలాల పాటు ఉండాలన్న ఉద్దేశ్యం కూడా అంతే స్థాయిలో ఉంటుంది. ఈ పరిస్థితుల్లో కొన్ని నిర్ణయాలు పవన్ మనసును నొప్పించినా ఆయన బయటపడకుండా ఇంటర్నల్ మీటింగ్ లలోనే పరిష్కరించుకోవాలన్న సూచనలు వెలువడుతున్నాయి.ఎందుకంటే కూటమి ప్రభుత్వంలో నిర్ణయాలు సమిష్టిగా జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని నిర్ణయాలు రాజకీయపరమైనవి ఉంటాయి. వాటిని చంద్రబాబు తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. తన పార్టీ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలను పవన్ విభేదించవచ్చు. అభ్యంతరాలు తెలియజేయవచ్చు. అయితే అది నాలుగు గోడల మధ్యనే జరగాలి తప్పించి బయటకు వస్తే కూటమి నవ్వుల పాలవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. చంద్రబాబు నాయుడు అనుభవం ఉన్న నేత కాబట్టి ఆచితూచి నిర్ణయం తీసుకుంటారు. అందులో ఎలాంటి సందేహం లేదు. ఏదైనా ఒత్తిడికి లోనై నిర్ణయం తీసుకున్నా ఆయనను మెప్పించి ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చూడాలి తప్పించి నేరుగా ఫైర్ అవ్వకూడదన్నది ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. ఆయన మనసెరిగిన వారు చెబుతున్నదిదే. అందుకే కొన్ని విషయాలు చూసీ చూడనట్లు వదిలేస్తేనే రాజకీయంగా ఎదుగుతారు. పట్టుకుని లాగితే అసలుకే నష్టం వస్తుందన్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ గుర్తిస్తే మంచిదని ఆయన హితులు చెబుతున్నారు.

# ఐసిస్ శిబిరాలపై అమెరికా దాడులు

**-అధికారికంగా ప్రకటించిన అమెరికా**
**-ఐసిస్ మళ్లీ బలపడకుండా దాడి చేశామన్న జో బైడెన్**
**-సిరియాలో అనూహ్య పరిణామాలు**
**-సిరియా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న భారత్**

సిరియాలో అనూహ్యమైన పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్ నగరాన్ని స్వాధీనం చేసుకోవడంతో ఆ దేశ అధ్యక్షుడు బషర్ అల్ అస్సాద్ కుటుంబాన్ని తీసుకొని రష్యాకు పారిపోయినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ పాలనకు ముగింపు పడింది. కాగా సిరియాలో అంతర్యుద్ధం పరిస్థితులను అదునుగా భావించిన అగ్రరాజ్యం అమెరికా ఉగ్రవాద సంస్థ ఐసిస్ స్థావరాలపై దాడులు మొదలు పెట్టింది. అస్సాద్ రష్యాకు పారిపోయిన కొన్ని గంటల వ్యవధిలోనే ఐసిస్ లక్ష్యాలపై ఆదివారం డజన్ల కొద్దీ దాడులు చేసింది. దేశంలో నెలకొన్న అంతర్యుద్ధ పరిస్థితులను అవకాశంగా మలచుకొని తిరిగి బలపడాలని ఐసిస్ చూస్తోందని, తాము అలా జరగనివ్వబోమని, 'స్పష్టమైన ఆలోచన'తో ఐసిస్ లక్ష్యాలపై దాడులు జరిపామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్ష భవనం నుంచి ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాగా ఐసిస్ స్థావరాలపై ఆదివారం దాడులు జరిపామని, తమ యుద్ధ విమానాలు డజన్ల కొద్దీ శిబిరాలను తాకాయని యూఎస్ మిలిటరీ నిర్ధారించింది. బీ-52, ఎఫ్-15, ఏ-10తో పాటు యూఎస్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానాలను ఉపయోగించి సెంట్రల్ సిరియాలోని 75కు పైగా లక్ష్యాలపై దాడులు చేశామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. కాగా సిరియాలో అధ్యక్షుడు అస్సాద్ పాలన పతనమవ్వడం న్యాయమేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. దీర్ఘకాలంగా బాధపడుతున్న సిరియా ప్రజలకు ఇది చారిత్రాత్మక అవకాశమని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు బషర్ అల్ అస్సాద్, అతడి కుటుంబం రష్యా పారిపోయి అక్కడ ఆశ్రయం పొందినట్లు కథనాలు వెలువడుతున్నాయి. కాగా గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న అస్సాద్ కుటుంబ పాలనపై ఇస్లామిస్ట్ హయత్ తహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టీఎస్) అనే గ్రూపు మెరుపు దాడికి తెగబడింది. అమెరికా మద్దతున్న ఈ గ్రూపు దళాలు 11 రోజుల్లోనే సిరియాను తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. మరోవైపు పశ్చిమాసియాలో ఎప్పటి నుంచో సంక్షుభిత పరిస్థితులు ఉన్న దేశాల్లో సిరియా ఒకటి. సుదీర్ఘకాలంగా ఇక్కడ అంతర్యుద్ధం నడుస్తోంది. తిరుగుబాటుదారులకు భయపడి దేశాధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం సిరియాలో నెలకొన్న సంక్షోభానికి పరాకాష్ఠ. అంతర్జాతీయ సమాజం సిరియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తోంది. తాజాగా, సిరియా అంశంపై భారత కేంద్ర ప్రభుత్వం స్పందించింది. సిరియాలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. సిరియాలో మళ్లీ స్థిరత్వం నెలకొనాలని కోరుకుంటున్నామని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. సిరియా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, ఐక్యతను పరిరక్షించుకునేందుకు అక్కడి అన్ని పార్టీలు కలసికట్టుగా పనిచేయాలని సూచించింది. అంతిమంగా సిరియా ప్రజల మనోభావాలకు అనుగుణంగా శాంతిస్థాపన జరగాలని, ఆ మేరకు రాజకీయ ప్రక్రియ ఉండాలని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇక, సిరియాలో ఉన్న భారత పౌరుల భద్రత కోసం, రాజధాని డమాస్కస్ నగరంలోని భారత దౌత్య కార్యాలయాన్ని అన్ని వేళలా తెరిచి ఉంచుతున్నట్టు ఆ ప్రకటనలో వెల్లడించింది.

# రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

## కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి..



**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09:** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, అన్నారు.బీజేపీ జమ్మికుంట పట్టణ బూత్ కమిటీల ఎన్నికల సహాయోగి గా సోమవారం రోజు పట్టణం లోని పలు బూత్ కమిటీల నియామకం లో వారు పాల్గొన్నారు.163,వ బూత్ అధ్యక్షుడిగా వీణవంక శివ, 164 బూత్ అధ్యక్షుడిగా బల్సుకూరి సురేష్,165వ బూత్ అధ్యక్షులుగా వేముల జగన్,166వ బూత్ అధ్యక్షుడిగా ఉడుగుల మహేందర్, 204 వ బూత్ అధ్యక్షుడిగా ఎనమనగండ్ల రామస్వామి,ను నియమించడం జరిగింది. నూతనంగా నియామకమైన బూత్ అధ్యక్షులను మహిపాల్ రెడ్డి అభినందించారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలుసుకొని మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకొనే విధంగా ఇప్పటి నుండే కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటి, ఇంటికి తీసుకెళ్లాలని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం జరిగిందని మహిపాల్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలపై ప్రజలకు తెలియజేసి,బీజేపీ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, పట్టణ ఉపాధ్యక్షురాలు ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శిలు మోడెం రాజు, బల్సుకురి రాజేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి, రాపర్తి అఖిల్, బొజ్జ శరత్, తదితరులు పాల్గొన్నారు...

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కొలిపాక సుజాత, నాయకులు దిటి బాలరాజు, గట్ల రమేష్, హాజరై సోనియా గాంధీ జన్మదిన కేకును వారి చేతుల మీద కట్ చేసి జన్మదిన వేడుకల్లో ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఎండి ముస్తఫా, సుతారి లక్ష్మన్ బాబు, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, రాచకొండా కోటేష్, తాళ్లపెల్లి యుగేందర్, సాంబ మూర్తి, దూళికట్ట సతీష్, కౌటమ్ సతీష్, ఆడెపు రవి, సన్నీ, గడ్డం శేఖర్, పంజా శ్రీనివాస్, బొంతల లచ్చన్న, మీసాల సతీష్, రాజి రెడ్డి, భూషణ్, ఇండ్ల ఓదెలు, కుంట సది, పరుపాక శంకర్, మద్దెల శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రాము, తిరుపతి రెడ్డి, బెంద్రెమ్ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సతీష్, అశోక్ లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికరమేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి గురై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నారు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

# మండలంలో మల్లన్న బోనాల సందడి



తాండూర్ ,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09: తాండూర్ మండలం నగరం శివారులోని మల్లన్న గుట్ట వద్ద మల్లన్న బోనాలతో పండుగ వాతావరణం నెలకొంది.సంవత్సరానికి ఒకసారి వచ్చే డిసెంబర్ మాసంలో మల్లన్న బోనాలకు ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆదివారం రోజున వివిధ ప్రాంతాల నుంచి చాలామంది ఈ ప్రాంతానికి చేరుకొని గుట్టపై ఉన్న మల్లన్న దేవాలయం వద్ద మొక్కులు చెల్లించుకుని గుట్ట కింద సాంప్రదాయ పద్ధతిలో బోనం పోసి ఈక్కడే వండుకొని కుటుంబ సభ్యులతో కలిసి అందరూ సహపంక్తి భోజనం చేసి వెళ్తుంటారు .సంవత్సరాని ఒక్కసారి వచ్చే ఈ పండుగ వేడుకలకు ఈ ప్రాంతంలో ఎంతో సంతోషంగా జరుపుకుంటారు .అటవీ ప్రాంతంలోని గుట్టపై ఉన్న మల్లన్న దేవున్ని చాలామంది భక్తులు దర్శించుకుంటారు. కానీ ఈ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో వారే తమఇంటి వద్ద నుంచి అన్ని రకాల వస్తువులను ఇక్కడకు తీసుకు వచ్చి వంటలు చేసుకొని వెళ్ళిపోతున్నారు. కనీసం త్రాగడానికి కూడా మంచి సౌకర్యం లేకపోవడం గుట్టపైకి కూడా వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ ప్రజాప్రతిని కానిదృష్టి సారించి మల్లన్న గుట్ట వద్ద భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

# తాటి ఈత చెట్లను తొలగించే ప్రయత్నాలను ఆపాలి

## కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన గౌడ సంఘం

జగిత్యాల యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 09: జగిత్యాల జిల్లా మోతే గ్రామ శివారులోని వాగుకు అనుకొని ఉన్న తాటి ఈత చెట్లను తొలగించాలని ప్రయత్నిస్తున్నారని వాటిని కాపాడాలని తిమ్మాపూర్,మోతె గ్రామాల గౌడ సంఘం నాయకులు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం చేశారు. వినతి పత్రంలో తెలిపిన వివరాల ప్రకారం మోతే గ్రామ శివారులోని వాగుకు ఆనుకొని ఉన్న భూమిలో అధిక మొత్తంలో తాటి ఈత చెట్లు ఉన్నాయని, ఆ భూమి యజమాని వాగును మొరంతో నింపి కబ్జా చేసి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు మోతే గ్రామపంచాయతీ అనుమతికి దరఖాస్తు చేసుకోగా గ్రామపంచాయతీ అధికారులు మోకాపై పరిశీలన జరగకుండానే అనుమతులు ఇచ్చినట్లు తెలిసిందని కనీసం సంబంధిత గౌడ సంఘం నాయకులకు సమాచారం ఇవ్వకుండా తాటి ఈత చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని తిమ్మాపూర్ మోతే గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. తాటి ఈత చెట్లు తొలగించడం వల్ల గౌడ సంఘంలో ఉన్నటువంటి కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గౌడ కులస్తులు దాదాపు 150 మందికి పైగా జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే దుస్థితి నెలకొంటుందని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత తహసిల్దార్ మోఖాపై పరిశీలన జరిపి న్యాయం చేసేలా చేయాలని అదేవిధంగా ఆబ్కారి శాఖ సూపరింటేండుకు ఆదేశాలు జారీ చేసి తాటి ఈత చెట్లను



తొలగించే ప్రయత్నాన్ని విరమింప చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల గౌడ సంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, మోతె అద్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ గౌడ్, తిమ్మాపూర్ అద్యక్షుడు కాసారం కిషన్ గౌడ్, డైరెక్టర్ కోల కిషన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు కొత్తకొండ అంజయ్య గౌడ్, పెరుమాండ్ల వెంకటరమణ గౌడ్, కాసారపు రాజా గౌడ్, నాగుల భాస్కర్ గౌడ్, నగేష్ గౌడ్, పర్ష రామ్ గౌడ్, కె మహేష్ గౌడ్, బుర్ర శివకుమార్ గౌడ్, పి శ్రీనివాస్ గౌడ్, సి హెచ్ ప్రవీణ్ గౌడ్, కె వీరమల్లు గౌడ్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, దేవయ్య గౌడ్, పలువురు జగిత్యాల, తిమ్మాపూర్, మోతే గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల తల రాత 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినంబిఅని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు, మాట్లాడుతూరాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా టపాసులు పేల్చి,కేక్ కట్ చేసి, స్వీట్లు పంపించడం జరిగింది. సోనియా గాంధీ, చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా, రాజకీయంగా ఇంకొక ప్రాంతంలో మనుగడ ప్రశ్నర్ధకమైన, ఆలోచించలేదని . ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను, 60 యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన తెలంగాణ ప్రదాయిని శ్రీమతి సోనియా గాంధీ, అని అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే సోమవారం రోజున తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్, ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందని ఇంగిలే రామారావు, అన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి జయంతి ఉత్సవాలు



చొప్పదండి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 : జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలోని సోనియమ్మ గుడి వద్ద మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాల ఆకాంక్ష 4 కోట్ల ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని అందించారని ఆనాడు పేద ప్రజల కోసం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు.అలాగే ప్రతి కార్యాలయాల్లో జవాబుదారితనం పారదర్శకత ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకొచ్చారని తెలిపారు.స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం దూరమైంది ఆయన కానీ తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రం ఇచ్చినందుకుగాను కృతజ్ఞత భావంగా మళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలను అమలు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.గొర్రెలు, మేకల హోపెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లోహో 9 ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,హోఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని,హోతన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్హోకి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ,

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 9 : తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆకాంక్షించారు. పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉద్యమ కళాకారులకు, ఇంటి స్థలాలు, రూ. 25 వేల పెన్షన్, బస్సు పాస్, హెల్త్ కార్డ్ తోపాటు జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా అన్ని సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా ఇస్తామని చెప్పినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డబ్బేట చంద్రకళ, తాడూరి శ్రీమాన్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, రాష్ట్ర సెక్రటరీ బింగి రాజు, పెద్దపల్లి ఉపాధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, మూల మల్లేశం, చింతకుంట వెంకటరెడ్డి, చర్లపల్లి సురేష్, గోష్కల రమేష్, కళా విభాగం జిల్లా అధ్యక్షులు తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, బందరు సంపత్, తూముల నంబారావు, శ్రీనివాస్, బూర్ల ధనంజయ్, కల్వల తిరుపతి, దామ సదయ్య, తిరుపతి, సదానందం, తిరుపతి, చంటి నర్సక్క, కర్నాటి సీతక్క, లలితా ఠాగూర్, జ్యోతి ఠాగూర్, బొరగాని విద్యాసాగర్, రూప ఠాగూర్, గుజ్జుల పద్మ, రౌతు సందీప్, సంజయ్, అజయ్ కుమార్, మల్లేశం, కల్వల రవీందర్, హరిత, కలవల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

## పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు.



బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%ొా% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!



గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

# ట్రిపుల్‌ఆర్‌పై డాక్యుమెంటరీ






దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి నేటికి 6 ఏండ్లు అవుతున్న సందర్భంగా.. చిత్రయూనిట్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించింది. ప్రపంచం మొత్తం ఈ సినిమా కీర్తిని చూసింది. ఇప్పుడు లోతులను చూస్తారు అంటూ పేరిటా డాక్యుమెంటరీ చిత్రంను అనౌన్స్ చేసింది. ఇక ఈ డాక్యును డిసెంబర్‌లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ ఈ మూవీ డాక్యుమెంటరీ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అపడేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. "రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా 'రామాయణ" అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి పార్ట్, 2027లో రెండో పార్ట్ విడుదల కానుంది. ఈ చిత్రం గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఫొటోలు షేర్ అవుతూనే ఉన్నాయి. సైలెంట్‌గా చిత్రీకరణను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తన పాత్ర కోసం రణ్‌బీర్ శిక్షణ తీసుకున్నారు. డైట్ ఫాలో అవుతున్నట్లు తెలిపారు. ఈ సినిమా పూర్తయ్యే వరకే మద్యం మామానేసినట్లు చెప్పారు. ఇక సీత పాత్రలో నటించడం తన అదృష్టమని సాయిపల్లవి చెప్పారు. ఇక ఇందులో రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు సమాచారం.




# అలాంటి ప్రేమ మరొకటి లేదు






## వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్ట్‌లు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

# పుష్ప-3లో విజయ్ దేవరకొండ హీరో..?



సోషల్ మీడియా వచ్చాక జనాల్లో క్రియేటివిటీ పెరిగిపోయింది. వార్తలు వండటంలో ఒక్కొక్కరూ ఆరితేరిపోతున్నారనే చెప్పాలి. వాటిల్లో ఎక్కువ శాతం గాలివార్తలే ఉండటం చేత, నిజాలు చెప్పినా నమ్మే పరిస్థితి ప్రస్తుతం సమాజంలో లేదు. రీసెంట్‌గా ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'పుష్ప 2' హిట్ అవ్వడంతో 'పుష్ప3' ప్రస్తుతం చర్చనీయాంశమైంది. 'పుష్ప2' ఎండింగ్‌లో 'పుష్ప 3-ర్యాంపేజ్' అంటూ మూడో పార్ట్‌ని దర్శకుడు సుకుమార్ ప్రకటించేశారు. దాంతో ఇప్పుడు 'పుష్ప 3' గురించి ఆసక్తికరమైన ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో హల్‌చల్ చేస్తున్నది. 'పుష్ప 3' విజయ్ దేవరకొండ కథానాయకుడిగా ఉంటుందనేది ఈ వార్త సారాంశం. బాంబ్ బ్లాంస్టింగ్‌లో శ్రీవల్లి మినహా పుష్పరాజ్ అండ్ ఫ్యామిలీ చనిపోతారట. శ్రీవల్లికి విజయ్ దేవరకొండ పుడతాడట. మూడో పార్టంతా దేవరకొండ చుట్టూనే తిరుగుతుందట. ఇందులో నిజం ఎంతుందో తెలీదుకానీ.. వార్త మాత్రం బలంగానే వినిపిస్తున్నది. వినడానికి కూడా గమ్మత్తుగా ఉంది. మరి ఇందులో నిజం ఆ సుకుమార్‌కే తెలియాలి.

# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రిలీజ్

యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.




EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.